


# నవభూమి

## జిల్లా అనుబంధం

25 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


### తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్‌ల సంయుక్త మైనింగ్‌కు

# నోడల్ ఏజెన్సీగా సింగరేణి

అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్

5




### నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత

# విద్యార్థులు అలవర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 10వ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
- రాబోయే నెల రోజుల పాటు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి
- విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని మోడల్ పాఠశాల, కళాశాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 24:** నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. 10వ తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని, ఉపాధ్యాయిని బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయుడిలా 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ తీసుకున్నారు. బెంగాల్ విభజన, ఇండియా మ్యాప్, వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్, చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను



పెట్టుకోవాలని, వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని, ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు. రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం



సమయమ లేచి చదువు కోవాలని అన్నారు. పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో, అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని, విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు. జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని, అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి, రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ కావాల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పెనుబల్లి మండల విద్యాధికారి సత్యనారాయణ,



తహసీల్దార్ సుధీర్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఐటిడిఏ పీఓ రాహుల్ ఔదార్యం

## గిరిజన విద్యార్థిని తల్లిదండ్రులకు రూ.50వేలు

**భద్రాచలం పిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** ఐఐటీలో సీటు రాగానే అంతటితో చదువు ఆపకుండా మంచివారితో స్నేహం చేసుకొని అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి జీవితంలో స్థిరపడినప్పుడే చదివిన చదువుకి సార్థకత లభిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో కుసుమంచి మండలం గోరీల పాడు తండా గ్రామానికి చెందిన తేజ వత్ సింధు గురుకులం కళాశాల భద్రాచలంలో ఎంపీసీ వరకు చదివి ఐఐటీలో 236 ర్యాంకు సాధించి తిరుపతిలో బీటెక్ చేయడానికి సీట్ సంపాదించిందని ఆయన అన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఖమ్మంలో చదువు కున్నదని, ఇంటర్మీడియట్ సి ఓ ఈ భద్రాచలం చదువుకొని నీట్ పరీక్ష రాసిందని ఆయన అన్నారు. తేజ వత్ సింధు తల్లిదండ్రులు లక్ష్మి, పఖీయ నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన పిల్లల చదువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని ఆయన తెలుపుతూ, మొదటి సంవత్సరం ఐఐటి చదవడానికి ప్రోత్సాహంగా 50 వేల రూపాయలు చెక్కు ఆమె తల్లిదండ్రులకు అందించడం జరిగిందని అన్నారు. చెక్కు బాలిక




తల్లిదండ్రులకు అందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువుపట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వేసులుబాటు చేసుకోవడానికి ఆన్లైన్లో ప్రైవేటుగా క్లాసులు నిర్వహించుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ బాలిక తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

### కమిషనరేట్ పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్

# యాక్ట్ అమలు

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 24:** ఈనెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 సాయంత్రం 6 గంటల నుండి 27వ తేది సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షాలు అమలులో వున్నందున ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పెర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయబ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం.

పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధం.

బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం

వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడికి నేతాజీ వాకర్స్ చేయూత



**మణుగూరు ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు అపక సతీష్ కు మణుగూరు నేతాజీ వాకర్స్ ఆర్థికంగా రూ.10వేలు చేయూత అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. గత నెల జనవరిలో కేరళ కున్నాంకులంలో నిర్వహించిన అల్ ఇండియా సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 100, 200 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో గోల్డ్, లాంగ్ జంప్ విభాగంలో బ్రాంజ్ పతకాలు సాధించాడు. ప్రస్తుతం బెంగుళూరులో జరిగే ఏసియా జాతీయ అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నేతాజీ వాకర్స్ టీమ్ దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి మణుగూరు లోని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ లోని ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, రావులపల్లి రామూర్తి సారథ్యంలో సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి భద్రాద్రి జిల్లాకు, ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నేతాజీ వాకర్స్ ఎన్ విజయ భాస్కరరెడ్డి, రావులపల్లి రామమూర్తి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, సామ శ్రీనివాస రెడ్డి, కటకం సతీష్, వడ్డాణం రమేష్, మైత్రి శంకర్ రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొరిమిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు

## కరాటే పోటీలో గోల్డ్ మెడల్



**గుండాల ఫిబ్రవరి 24 నవభూమి:** గుండాల మండలం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కరాటే పోటీలు మాస్టర్ మంకిడి సుధాకర్ నేతృత్వంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ జరిగింది. దానిలో గుండాల పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను గుండాల యంఈఓ పార్వతమ్మ, హెడ్ మాస్టర్ రమేష్, ఉపాధ్యాయులు రాజ్యాలక్ష్మి వెన్నెల, శరత్ బాబు ,గుండాల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు

## మహాశివరాత్రి సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 24:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనవచ్చునని ఆలయకమిటీ అధ్యక్షులు యన్నం పిచ్చిరెడ్డి సోమవారం తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల స్థాయిలో దాతల సహకారంతో ఈనెల 26,27,28, తేదీల్లో శివాలయం ప్రాంగ ణంలో కబడ్డీ పోటీలను నిర్వహించ నున్నట్లు పిచ్చిరెడ్డి తెలిపారు.మొదటి బహుమతి 25వేల రూపాయలు,రెండవ బహుమతి 20 వేల రూపాయలు,మూడో బహుమతి 15 వేల రూపాయలు,నాలుగో బహుమతి 12 వేల రూపాయలు,ఐదో బహుమతి 8 వేల రూపాయలు,ఆరో బహుమతి 6 వేల రూపాయలు గెలు పొందిన జట్లకు అందజేయనున్నట్లు తెలిపారు.ఎంట్రీలకు సంబంధించిన వివరాలను జి.సత్యనారాయణ రెడ్డి 9908438525, 9603488095, పి రాంబాబు 9963852487.ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కమిటీ సభ్యులు తెలిపారు.ఎంట్రీలను 25వ తారీకు సాయంత్రం నాలుగు గంటల లోపల పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి పెద్దమల్ల మోహన్ రావు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముదిగొండ నాగేశ్వరరావు వర్ధంతి

**భద్రాచలం ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** సిపిఎం పార్టీని బలోపేతం చేయడమే అమర జీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి లు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు అమరజీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు 9వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ముదిగొండ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జి.ఎస్. శంకర్రావు, బి బి జి తిలక్ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదుపరి మాట్లాడుతూ కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసేవారని ,ప్రజలలో తలలో నాలికల ఉండేవారని అన్నారు. ఆనాడు ప్రజాశక్తి పత్రికను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు మంచి కృషి చేసేవారని అన్నారు. నేడు దేశంలో విలువలు లేని రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రజలపై భారాలు మోపి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని అన్నారు. రోజురోజుకు పేదరికం ,నిరుద్యోగం, అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందని




అన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అదే అమరజీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు కు మనమిచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి రాఘవయ్య ఎస్ భూపేంద్ర ఎస్ డి ఫిరోజ్ సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, మురళీకృష్ణ, జి రాధా, కుటుంబ సభ్యులు ధనలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ లింక్ కెనాల్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 24:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర సోమవారం హిమంనగర్, రేపల్లెవాడ గ్రామాల మధ్య గల రాజీవ్ లింకు కెనాల్ పనులకు అడ్డుగా ఉన్న గ్యాస్ పైప్ లైన్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింకు కెనాల్ పనులు పూర్తి చేసి పది రోజుల్లో నీళ్లు అందిస్తామన్నారు. ఈ లింక్ కెనాల్ పూర్తయితే రైతులకు రెండు లక్షల ఎకరాలకు నీరందించుకోవచ్చు అని తెలిపారు. గ్యాస్ పైప్ లైన్ గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించింది కాబట్టి ముందుగా అంచనా వేయలేకపోయామన్నారు. కెనాల్ మొదలు పెట్టిన తర్వాత గ్యాస్ పైప్ లైన్ కింద హార్డ్ రాడ్ పడటంతో రాత్రి పగలు పనులు చేపించి వీలైనంత త్వరలో పూర్తి చేస్తామన్నారు. లింక్ కెనాల్ పూర్తి చేసుకొని రెడీగా ఉంచుకొని వీలైనప్పుడు పైనుండి నీళ్లు తెచ్చుకోవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి ఆయా ప్రాంతాల్లో మంచినీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. రాజీవ్ లింక్ కెనాల్ పూర్తయితే ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న కృష్ణా జలాలను త్వరగా పంపకం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర జల శక్తి మంత్రిని అడగడం జరిగిందన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఆరు లక్షల పైగా వరి పంట,ఇతర పంటలు సేంద్రియంలో ఉందన్నారు. తెలంగాణ లెఫ్ట్ కెనాల్ నుండి ఆంధ్రకు మూడు లక్షల పైచిలుకు ఎకరాలకు నీళ్లు వెళ్ళవలసి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నిసార్లు చర్చలకు పిలిచిన ఆ ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. ఇప్పుడున్న పంటలను రక్షించుకోవడం కోసం వెంటనే ఆయా ప్రభుత్వాలకు ఆదేశించి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన వాటాల్ని నిర్దేశింపచేయాలని ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి పట్టువదలట్లేదని అన్నారు. రైతాంగం నష్టపోకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణకు రావలసిన మాటలను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతం పచ్చగా ఉండటం కోసం గోదావరి జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ కృష్ణా జలాలు అందుబాటులో లేనప్పుడు ఈ కెనాల్ ద్వారా వైరా, మధిర, సత్తుపల్లి ప్రాంతాల రైతులు వాడుకోవచని అన్నారు. రైతులకు ఆయిల్ ఫామ్ ఇతర పంటలకు ఎటువంటి సాయం కావాలన్నా సబ్సిడీలు పరంగా అందిస్తామన్నారు. ఈ కెనాల్కు భూములు ఇచ్చిన రైతులు అడిగిన ఎకరానికి 21 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలోనే రైతుల అకౌంట్ల లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాసరెడ్డి, శోభన్ నాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడండి

**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 24:** ఈ నెల 27 న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలిపించి ఉపాధ్యాయులఆత్మగౌరవాన్ని కాపాడాలని టిఎస్ యుటిఎఫ్,టిపిటిఎఫ్, యస్టియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పారుపల్లి. నాగేశ్వరరావు వెంగళరావు, కోటారెడ్డి కోరారు.మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.అవినీతి పరులకు,అవకాశవాదులకు ఈ నియోజక వర్గంలోస్థానంలేదనినిరూపించాలన్నారు.నర్సిరెడ్డి గత ఆరేళ్ళుగా నిజమైన ఉపా ధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా యుయస్పీసి ఆధ్వర్యంలో ఉదృతంగా పోరాడామని,ఈ ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని లేకపోతే పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.అన్ని యాజ మాన్యాలలోని గురుకులాలు,మోడల్ స్కూల్స్,కెజీబీవీలకునెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న



హామీలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో టిఎస్ యుటియఫ్,టిపిటిఎఫ్ నాయకులు అనుమోలు.కోటేశ్వరరావు, షేక్ నాగూర్ వలి,ముత్తయ్య నంద్రు వెంకటేశ్వర్లు,నెల్లూరి.వీరబాబు,ఆంజనే యులు, లక్ష్మణరావు,ముత్తయ్య,వినోద్ రావు,వీరయ్య,మీరా ఖాన్,ఆశీర్వాదం, సాంబయ్య,రాజారావు,నీలం అజయ్ కుమార్,ఎం పుల్లారావు,భూషణ్ రాజు, మహేంద్ర,బి రమేష్,రాజేష్,లంక నాగేశ్వర రావు,భరత్,ఎం రవికుమార్,నీలం సైదా రావు తదితరులు పాల్గొన్నారు.

## పగిడిద్దరాజు పోస్టర్ ఆవిష్కరణ



**గుండాల ఫిబ్రవరి 24 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని శ్రీ పగిడిద్దరాజు జాతర మార్చి 5,6,7, తేదీలలో జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులుగా మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చుపటేల్, మేడారం సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారి సిద్ధ బోయిన స్వామి, స్వామి, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు కొప్పుల రవి, కోరం నందు, శ్రీ పగిడిద్దరాజు తలపతులు అరెం లక్ష్మీనర్సు, అరెం కాంతారావు, అరెం బసవయ్య, అరెం సమ్మయ్య, అరెం నారాయణ, అరెం రామారావు, అరెం రాజు, రవీందరు, అరెం సందీప్ దొర, అరెం రాజకుమారు తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి... తాసిల్దార్



**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 24:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వ నిర్వహిస్తుందని ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11గంటలకు ప్రారంభమైన కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు హాజరై తమ సమస్య లను పరిష్కరించాలని కోరారు.జమలా పురం గ్రామానికి చెందిన ఎస్సీ సొసైటీ సభ్యులు ఎనిమిది మంది కందుకూరి ప్రభాకర్,పాముల లక్ష్మణరావు ఆధ్వర్యం లో తమ తల్లిదండ్రులకు 40 సంవత్స రాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన బంచ్ సిరాయి భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని గత సంవత్సరం ఇట్టి భూములలో కొందరికి పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేశారని సర్వే నెంబర్ మారిందని తమకు ఇవ్వలేదని తమకు కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని దరఖాస్తు చేశారు.కొన్ని శాఖలఅధికారులు ఎటు వంటి పనుల వత్తిడి లేకపోయినా ప్రజా వాణి కార్యక్రమానికి గైర్ హాజరవు తున్నారు.అలా గైరాహాజరైన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఉంది.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజశేఖర్,యు డి సి అభిరామ్, ఎంపీవో శ్రీలక్ష్మి,ఐసిడిఎస్ ఎసిడిపిఓ కృష్ణ శ్రీ,మిషన్ భగీరథ ఏఈ ప్రసన్న,ఏఈఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పరిగి,సాధన మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (నవభూమి):** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి బంగారి రామస్వామి మాట్లాడుతూ ఈ యొక్క వైద్య శిబిరంలో వచ్చిన గ్రామ ప్రజలకి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి 85 మందికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు వస్తే హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా మన పరిగి లోనే అన్ని వసతులతో కూడిన సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అతి తక్కువ ఖర్చులతో వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన, ఆస్పత్రి ఎండి బంగారి రామస్వామి, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సామాజిక రాజకీయ హక్కులకోసం దళితులు ఏకం కావాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపు
- దళితుల సంక్షేమానికి సరిపడా నిధులు కేటాయించాలి
- కుల దురహంకార దాడులు హత్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి
- అట్టహాసంగా దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పి ఎస్) జిల్లా మహాసబ




**పాల్వంచ ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాలు ఏకం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పి ఎస్) జిల్లా మహాసభకు కూనంనేని ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దళితుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించడంతోపాటు, దళితుల పై దేశవ్యాప్తంగా నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత దళిత సంక్షేమానికి నిధుల కోత విధించడంతోపాటు, దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ భద్రత, దళితుల భద్రత, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. దీర్ఘకాలిక సామాజిక ఉద్యమం ద్వారానే దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను సాధించుకోగలుగుతామని తెలిపారు. దళిత కుటుంబాలు పరిమిత విద్య ద్వారా కొన్ని ఉద్యోగాలను పొందగలుగుతుండగా, ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం ప్రైవేటీకరించడం ద్వారా ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సామాజికంగా గుర్తింపులేని దళితులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడమే సబ్ ప్లాన్ ముఖ్య ఉద్దేశం కాగా, ప్రభుత్వం ఈ నిధులను దళితుల ప్రత్యేక కార్యక్రమాలకు వినియోగించకుండా సాధారణ కార్యక్రమాలకు మళ్లిస్తోందన్నారు. అసైన్డ్ భూములు కాంగ్రెస్ ప్రభుత్వాల్లో ఇచ్చినవేనని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు బిసి, ఎస్సి, ఎస్టి, పేద ఆసైన్డ్ రైతులకు మేలు జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె సాబీర్ పాషా, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పీఎస్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె ఏసురత్నం, మరుపాక అనిల్ కుమార్, రైతు సంఘాల జిల్లా కార్యదర్శి, ముత్యాల విశ్వనాథం, డిహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, బండి నాగేశ్వరరావు, కె రత్నకుమారి, పేరాల శీను, చెన్నయ్య, మామిడాల ధనలక్ష్మి, జకరయ్య, సంఘమిత్ర పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే కేంద్ర బడ్జెట్

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్




**పాల్వంచ ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** కేంద్ర బిజెపి ప్రభుత్వ దృష్టిలో దేశమంటే అంబాని, అదానీలే తప్ప సామాన్య ప్రజలు కాదని, కేంద్ర ప్రభుత్వం తరఫున ఎనిమిదవ సారి పార్లమెంట్ లో పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చేదిగా ఉన్నదని, కష్టజీవులకు ఏమాత్రం ఉపయోగ పడదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. పట్టణ పరిధి లోని సీఐటీయూ పట్టణ కమిటీ ఆద్వర్యం లో మచికంటి భవన్ నందు సదస్సు ను సోమవారం నిర్వహించారు. సీఐటీయూ పట్టణ కన్వీనర్ కె సత్య అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన ఏజె రమేష్

మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురుజాడ సూక్తి ని ఉటంకిస్తూ మాట్లాడారని, కానీ సమాజ సంపదలో సృష్టికర్తలు గా ఉన్న కార్మికులు, వ్యవసాయ కూలీల, రైతాంగానికి ఊరట ఇచ్చే విధంగా కానీ, కొత్త పథకాలు ప్రకటన కానీ, వారి కొనుగోలు శక్తి పెంచే నిర్ణయాలు కానీ ఈ బడ్జెట్ లో లేవన్నారు. పైగా అనేక రూపాలలో పరోక్ష పన్నులను భారీగా విధించారని అన్నారు. భారత దేశంలో నూతన ఆర్థిక విధానాల అమలు ప్రారంభమైన 1991 సంవత్సరం నుండి వచ్చిన వరస బడ్జెట్ లను పరిశీలిస్తే, కార్పొరేట్ లకు ఊడిగం చేస్తూ, సామాన్యులపైన, మధ్య తరగతి వర్గాలపైన భారాలను మోపే బడ్జెట్ లను తీసుకు వచ్చారన్నారు. రాను రాను క్రమక్రమంగా సామాజిక తరగతులకు బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తున్నారని, ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను,సహజ వనరులను దీమానిటైజేశన్ పథకం ద్వారా వందల సంవత్సరాలు కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసే నిర్ణయాలు ఈ బడ్జెట్ లో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే సంపదని నగరాలకు తరలిస్తున్నారని, పట్టణాల్లో ప్రజలకు ఇచ్చే మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ, ప్రవేట్ భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయం ఈ బడ్జెట్ లో ఉన్నాదన్నారు. ప్రపంచ బ్యాంక్ అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల మార్గ దర్శకత్వం లో విధానాలు పాలకులు రూపకల్పన చేస్తున్నారని, ఈ విధానాలు కాకులని కొట్టి గద్దలకు వేసే విధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కి ఈ బడ్జెట్ లో కేటాయింపులు గత బడ్జెట్ తో పోలిస్తే తొమ్మిది వేల కోట్లు తగ్గించారని అన్నారు. మధ్య తరగతి వర్గాలకి ఆదాయ పన్ను పరిమితి ని ఏడున్నర లక్షల నుండి పన్నెండు లక్షల రూపాయలకు పెంచారని, ఇది చూడటానికి పెంపుదలగా ఉన్నప్పటికీ ఈ సంవత్సర కాలం లో పెరిగిన ధరలతో పోల్చినప్పుడు ఇది ఏమాత్రం పెరుగుదల కాదని అన్నారు. కార్పొరేట్ లకు సంపద పన్ను విధించాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని అనేక ఆందోళనలు జరుగుతున్నా ఈ బడ్జెట్యేమాత్రం పట్టించుకోలేదని, పైగా మూడు నల్ల వ్యవసాయ చట్టాల్ని దొడ్డి దోవన అమలు చేయడానికి ఈ బడ్జెట్ మార్గం వేసిందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుండి అమలుకు పూనుకున్నారని అన్నారు.మరో పక్క కార్మిక వర్గం తమకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని, పెద్ద ఎత్తున సమ్మెలు, పోరాటాలు చేస్తుంటే పరిగణన లోకి తీసుకోలేదని అన్నారు. ధరల స్థిరీకరణ కు ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు. ప్రజా వ్యతిరేఖ నిర్ణయాల అమలుకు ఈ బడ్జెట్ ఉతమిస్తున్నదని, బడ్జెట్ లో సవరణలు చేసి తగిన విధంగా కేటాయింపులు చేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని ఎజె రమేష్ అన్నారు. ఇటువంటి విధానాలు అమలు చేసిన పాలకులను శ్రీలంక లో గత సంవత్సరం చివరిలో జరిగిన అధ్యక్ష,పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ప్రజల తరఫున పోరాడుతున్న కమ్యూనిస్టులను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించారని అన్నారు. మన దేశంలో కూడా ఇటువంటి పరిణామాలు జరగడానికి ఎంతోకాలం పట్టదని,ఈ విధానాలుకు వ్యతిరేఖంగా ప్రజలంతా ఐక్యమై ఉద్యమాలు చేస్తే అటువంటి రోజు వస్తున్నాదన్నారు. ఈ సదస్సు లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, పట్టణ కార్యదర్శి పి తులసి రామ్, అవజ్ నాయకులు రహీమ్, నిరంజన్, ఐద్వా నాయకులు కాంతి, మాధవి, సీఐటీయూ నాయకులు గుర్రం రాములు, మొగిలి, కార్మికులు రాములు, గట్టాయ, కృష్ణ వేణి, పద్మ, అమల, అరుణ తదితరులు పాల్గొన్నారు

## నారీ న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న తోట దేవి ప్రసన్న



**కొత్తగూడెం ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** గాంధీభవన్ లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు అధ్యక్షతన నారి న్యాయ సమ్మేళన్ తెలంగాణ రాష్ట్రం లక్ష సభ్యత్వాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళ కాంగ్రెస్ సభ్యత్వాలలో నాలుగవ స్థానం వచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ను సోమవారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. జరిగింది కార్యక్రమానికి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానము ఉంటుంది రాజకీయంగా మహిళలను బలోపేతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుంది మహిళా కాంగ్రెస్ సభ్యత్వాల ద్వారా వచ్చిన డబ్బులతో ప్రతి జిల్లాలో సానిటరీ యంత్రాంగములను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళ ఆరోగ్యం కుటుంబాలకే కాదు రాష్ట్రానికి కూడా వెలుగు లాంటిదే కాబట్టి మహిళా ఆరోగ్యన్ని కూడా ఆలోచిస్తుందని, మహిళల్లో ఉండేటువంటి నాయకత్వపు లక్షణాలను కూడా గుర్తించి వారిని నాయకురాలుగా తీర్చిదిద్దుతుందని, సభ్యత్వాల వలన ప్రతి మహిళను కలుసుకోవడం వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కూడా జరుగుతుంది దానివల్ల వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి సులభంగా ఉంటుందన్నారు

## పాల్వంచ వద్ద గంజాయి పట్టివేత



**కొత్తగూడెం ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ నుండి హైదరాబాదుకు భద్రాచలం, పాల్వంచ మీదుగా ఎండు గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ సుంకరి రమేష్ సిబ్బంది సోమవారం పాల్వంచలోని నవభారత్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హెూండా డ్రీమ్ యుగ బైక్ మీద ఐదు కేజీల ఎండు గంజాయిని మర్రి సాయి తేజ, కట్ల వివేక్ రెడ్డి తరలిస్తూ పట్టుబడినారు. ఈ గంజాయి ఏ ఓ బి నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.రెండు లక్షలు ఉంటుందని సీఐ సుంకర రమేష్ తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ సుంకర రమేష్, హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్, విజయ్, హనుమంతరావు, ఉపేందర్ లను డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ వీబీ కమలసన్ రెడ్డి,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ తిరుపతి అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**పరిగి, ఫిబ్రవరి 24 (నవభూమి)-** వికారాబాద్ జిల్లా,దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో కావలి అమృతమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చేదడంతో వారి కుంటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిది 8 వేయిల ఐదు వందల చెక్కును ఆమె భర్త అయినా కావాలి వెంకటయ్య కు అందజేశారు.

# డిప్యూటీ సీఎం పిఏ శ్రీనివాస్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం



**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 24** :డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు తక్కళ్ళపాటి శ్రీనివాసరావు మృతి బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రగాఢ సంతాపం తెలియజేశారు.శ్రీనివాస్ ఎంతో సౌమ్యుడుగా మండల ప్రజలలో పేరు సంపాదించుకున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పీఏగా మండల ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశారని కొనియాడారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,శీలం ప్రతాపరెడ్డి,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,మండల మాజీ వైస్ ఎంపీపీ సూరనేని రామ కోటేశ్వర రావు,ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ దేవరకొండ శిరీష,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గంటా తిరపతమ్మ,బొగ్గుల గోవర్ధన రెడ్డి,అనుమోలు వెంకట



కృష్ణా రావు,పంబి సాంబశివరావు,యరమల పూర్ణ చంద్రారెడ్డి,పసుపులేటి వెంకట నారాయణ,రాజీవ్ గాంధీ,బాబురావు, విజయ భాస్కర్ రెడ్డి,కామిశెట్టి పవన్ కుమార్,షేక్ ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణరావు,సగ్గుర్తి కిషోర్ బాబు,కంచర్ల వెంకట నరసయ్య,కొండేపాటి సాంబశివరావు,ప్రసాద రెడ్డి,ఆత్మప్రసాద్ తదితరు లు సంతాపాన్ని తెలియజేశారు

## జిల్లా మాల మహానాడు అధ్యక్షులుగా ఎన్నికైన పూల రవీందర్



**రుద్రంపూర్ ఫిబ్రవరి 24 నవభూమి:** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఎర్రమల రాములు సూచనల మేరకు అల్లాడి పాల్ రాజు నాయకత్వంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గంలోని, సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద గల సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్ నందు మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలు 22 మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరై, జిల్లాలో ఉధృతంగా మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎనలేని పోరాటం చేస్తున్నటువంటి, మాలల అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్నటువంటి పూల రవీందర్ ని ఏకధాటిగా ఏకగ్రీవంగా రెండవసారి జిల్లా అధ్యక్షులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ప్రతిపాదించగా సీనియర్ మాల మహానాడు నాయకులు కొప్పురి నవతన్ బలపరచగా, ఐదు నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు మద్దతు తెలుపగా జిల్లా కార్యవర్గ సమావేశానికి వచ్చినటువంటి ముఖ్య నాయకులు అందరూ కూడా ఆమోదించగా



ఏకగ్రీవంగా రెండవసారి జిల్లా అధ్యక్షులుగా పూల రవీందర్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పగిడిపల్లి శ్రీకాంత్, బడికల పుష్పలత, గంధం కల్పన, వాసు మల్ల గౌతం, ఇల్లంగి తిరుపతి, ప్రభాకర్, పిఎన్ మూర్తి, మాధవి లత, శేషమ్మ, స్వర్ణలత పిల్లి రవి వర్మ, పుట్టి శ్రీనివాస్, వినోద్, రమేష్ బాబు, సతీష్, సుధాకర్, స్రవంత్, భాగ్యరాజు, చల్ల.పుల్లయ్య, ప్రేమ్, దేవా, పండుగ రాజేంద్రప్రసాద్, జాలా ఓదెలు, సోమరాజు, రాజేశ్వరరావు, కొరిమి సురేష్, బద్దం. రాహుల్, సుధీర్ కుమార్, అజయ్,పిల్లి.వెంకటేశ్వర్లు, లాలయ్య,శ్రీకాంత్,అప్పారావు, కార్తీక్, నరసింహారావు, ఏసుబాబు, మనమ్మ, రాణి, వెంకట నరసమ్మ, ఆమని, రాజా, ప్రతాప్, కమలాకర్, పనితి. వెంకటేశ్వర్లు తదితర మాల మహానాడు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి పాటుపడాలి

■ **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం క్రైం, నవభూమి, ఫిబ్రవరి 24 :** మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మార్చి 2 నుంచి ప్రారంభంకానున్న రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మసీదు (ఇంచార్జులు), ముస్లిం మత పెద్దలతో సోమవారం అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం జిల్లా వుందని, సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ మెలగడం జిల్లాలో మంచి సంప్రదాయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని పెర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చోరీ లు జరగకుండా సీసీయస్ పోలీసులు, ఈవ్ టీజింగ్





జరగకుండా షీ టీమ్ బృందాలు అందుబాటులో వుండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యలకు తమవంతు సహకాహరం అందజేస్తామని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# వృద్ధ గిరిజన మహిళకు జనహిత ఫౌండేషన్ చేయూత



**పాల్వంచ ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని ఓ వృద్ధ గిరిజన మహిళకు జనహిత ఫౌండేషన్ తమ చేయూతను అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు. వివ రాల్లోకి వెళితే.... పాల్వంచ మండల పరిధి లోని పునుకుల గ్రామ పరిధి లోని సూర్య తండా కు చెందిన మాలోత్ మంగ్లీ అనే ఒంటరి వృద్ధ గిరిజన మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. మంగ్లీ గతంలో కూలీపనులు చేసుకుంటూ, జీవనం సాగించేది. ఇది ఇలా ఉండగా గత మూడు నెలలుగా అనారోగ్యానికి గురైన మంగ్లీ కూలీ పనులు కూడ చేసుకునే స్థితి లో లేకపోవటం తో ఆమె జీవనం భారంగా మారింది. విషయం తెలుసుకున్న జనహిత ఫౌండేషన్ నిర్వాహకులు సోమవారం పునుకుల గ్రామానికి వెళ్ళి, మంగ్లీ ని పరామర్శించారు. అనంతరం ఆమె హాస్పిటల్ ఖర్చుల నిమిత్తము మంగ్లీకి, జనహితా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు వేల రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జనహితా ఫౌండేషన్ సభ్యులు శ్రీలక్ష్మి, రేణుక, సుధాకర్, నరేష్ పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న యువ నాయకుడు మన గోనెల నాని

## మానవసేవే మాధవసేవ అంటున్న గోనెల నాని



**బూర్గంపాడు ఫిబ్రవరి 24 నవభూమి:** గోనెల నాని అనే పేరు ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు బూర్గంపహాడ్ మండల పరిధిలో అతని పేరు తెలియని వారు ఎవరు ఉండరు ఎన్నో సేవలు కార్యక్రమాలు ఎంతో మందికి సహాయం కరోనా సమయంలో అతని సేవలు మరియు మండలం పరిధిలో గత రెండు సంవత్సరాల క్రితం పలు గ్రామాలు గోదావరి వరదలకు ముంపైన అనేక కుటుంబాలకు ప్రాణాలు తెగించి అతని చేసిన సేవలు అమోఘం. నాని అందించిన సేవలకు గాను సేవారత్న అవార్డు ను అందుకున్నాడు. ఎక్కడ ఆపద ఉంటే అక్కడ వెళ్లి వారిని ఆదుకున్న సందర్భాలు కోకోల్లలు నిజంగా ఎంతోమంది అధికారులు నాయకులు పోలీసు వారు మన్నలను అతను అందుకున్నాడు. పదవుల్లో ఉన్న లేకపోయినా మానవత్వం సహాయము చేసే గుణం ఎప్పుడు ఉంటుందని మరోసారి నిరూపించుకున్నాడు మన యువ నాయకుడు గోనెల నాని పాల్వంచ బస్ స్టాప్ దగ్గర ఇద్దరు యువకులు బైకులు పరస్పరం ఢీకొను కోవటంతో వారి ఇరువురు కింద పడి తలకు బలమైన గాయాలు కావటంలో స్పృహకోల్పోయారు. అందరూ జరిగిన ఘటన విచారంగా చూస్తున్నారు కానీ ఏ ఒక్కరూ సహవాసం చేసి వారిని ముట్టి లేపిన వారు లేరు. అదే సమయంలో అటుగా వెళుతున్న గోనెల నాని జనాలు గుమ్ముకూడి ఉండటం చూసి తన కారును ప్రక్కన ఆపి సంఘటన జరిగిన స్థలానికి వెళ్లి చూశారు క్రిందపడి తలకు బలమైన గాయాలు అయిన వారిని చూసి ఎంతో జాలి పడి వారిని లేపే ప్రయత్నం చేశారు అక్కడున్న వారిని సహాయము కోరారు. గోనెల నాని ప్రమాదం జరిగిన వారిని గురించి పోలీసు వారికి మరియు 108 సిబ్బందికి సమాచారం అందించారు. గాయపడిన బాధ్యతలను చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి బాధితుడు దగ్గర ఉన్న సెల్ ఫోన్ తీసుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు 108 వచ్చేదాకా అక్కడే ఉండి 108 వచ్చాక బాధితులు ఇద్దరినీ ఎక్కించి పోలీసు వారికి జరిగిన పరిస్థితులను తెలియజేశారు. సంఘటన స్థలంలో అనేకులు నాని ని అభినందించారు తన ఊరు కాదు మండలం కాదు నియోజకవర్గం కాదు అయినప్పటికీ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని చూసి వారిపై జాలిపడి తన వంతు సహాయం అందించారు.

## తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్‌ల సంయుక్త మైనింగ్‌కు

# నోడల్ ఏజెన్సీగా సింగరేణి

- అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్ లాండ్ సహకారం
- క్వీన్స్ ల్యాండ్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క
- కీలక ఖనిజాలు, మైనింగ్ రంగంలో తెలంగాణకు పూర్తి సహకారం - క్వీన్స్ లాండ్ మంత్రి రోస్ బేట్స్







**కొత్తగూడెం ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, ఈ నేపథ్యంలో క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్వీన్స్ లాండ్ బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం క్వీన్స్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి రోస్ బేట్స్, ఆ రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టెమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11 రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటివరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అయితే ఈ ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029-30 నాటికి 20,000 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం మరియు క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్ మరియు మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ మరియు టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయనం మరియు అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ మరియు ఉపాధి శాఖ మంత్రి రోస్ బేట్స్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరఫున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఈ సమావేశానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్మనిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జీఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి. పి. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ డి.రవి ప్రసాద్ పాల్గొన్నారు.



# ములకలపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలమేళ కార్యక్రమం





**ములకలపల్లి ఫిబ్రవరి 24 నవభూమి:** ములకలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఘనంగా బాలమేళ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు లతా, పూసగూడెం ప్రధానోపాధ్యాయులు భాను,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు బాలమేళా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బాలమేళా కార్యక్రమం అంగరంగ వైభవంగా విద్యార్థినీ విద్యార్థులతో వివిధ రకాల వేషధారణలతో అత్యంత అద్భుతంగా నిర్వహించారు. ముఖ్యంగా మొగరాలగుప్ప పాఠశాల నుండి పర్యావరణ ప్రకృతి భాగంగా కీసరి హర్షిత, ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప భావానీ ఆధ్వర్యంలో అలంకరించిన సేవ్ నేచర్, సేవ్ ట్రీస్, అవాయిడ్ యువర్ ఎనర్జీ రీసైకిల్ రెడ్యూస్, అవాయిడ్ ప్లాస్టిక్, సేవ్ నేచర్ పరంగా సంపర్కం, పర్యావరణంలో పరంగసంపర్కం కోసం హాని వేణు కూడా రక్షించాలి అని లియోపార్డ్ వైల్డ్ అనిమల్స్ లను రక్షించాలని వేషధారణ ఎంతో ఆకర్షణీయమైన గా నిలిచింది. వేషధారణ వారీగా పరీక్ష నిర్వహించి అందులో ప్రథమ ద్వితీయ విద్యార్థులకు పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ మొదలగు వారికి బహుమతులను అందజేయడం జరిగింది

# మార్చి 23న కొత్తగూడెంలో ఆరోగ్య మహాసభలు

**కొత్తగూడెం ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రకృతి - ఆరోగ్య మహాసభలను నిర్వహించాలని ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు నిర్ణయించారు. వచ్చే నెల మార్చి 23వ తేదీన, ఆరోగ్య మహాసభలను ఘనంగా నిర్వహించాలని, సోమవారం సాయంత్రం ఎస్సిబి నగర్ లోనే, స్వర్ణ భారతి పాఠశాల లో సమావేశమైన కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఆశ్రమం కో- ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, గౌరవ అధ్యక్షులు మొక్కల వెంకటయ్య, గౌరవ సలహాదారు సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్ లు మాట్లాడుతూ. ఆశ్రమం ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా యోగ మహాసభలు, మిల్లెట్స్ ఫెస్టివల్, మిల్లెట్స్ తో వంద రకాల వంటకాలు, ఔషధ మొక్కల ప్రదర్శన, కరోనా పై అవగాహన సదస్సు, డాక్టర్స్ మీట్, యోగ -ప్రకృతి వైద్యం తదితర అంశాల పై సభలను ప్రతి సంవత్సరం విజయవంతంగా జరుపుకుంటూ వస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ ప్రకృతి కవి, సామాజికవేత్త జయరాజు నేతృత్వంలో జరుగనున్న ఈ సభలలో ఆయా రంగాలలో నిష్ణాతులైన ప్రముఖ వైద్యులు, సామాజికవేత్తలు, మానసిక వైద్యులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, యోగా గురువులు, ప్రకృతి తత్వవేత్తలు పాల్గొని శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యంలపై ప్రసంగించనున్నారని వెల్లడించారు. ఆరోగ్యరక్షణపై అభిలాష కలిగిన, ఆరోగ్య అభిమానులు, ప్రకృతి ప్రేమికులందరూ ఈ సభలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాల్గొన్న వారిలో ప్రభుత్వ ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు, స్వర్ణ భారతి పాఠశాల కరస్పాండెంట్ శైలజ, పిల్లలమర్రి వరప్రసాద్, బిక్కు లాల్, దయాసాగర్, బంగారి శంకర్, కే. రమేష్ బాబు, సబ్బన రాజేష్, యాకస్వామి లు పాల్గొన్నారు




# కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం

- తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆరోపణ
- అరీ సర్వే నిర్వహించి, మున్నూరు కాపులకు న్యాయం చేయాలి





**పాల్వంచ ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సర్వేను తిరిగి నిర్వహించి, మున్నూరు కాపులకు న్యాయం చేయాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం, స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన కులం మున్నూరు కాపులదని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 సంవత్సరంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా సంఖ్య 28 లక్షలు అని తేల్చగా, ఇప్పుడు 2024 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో 13 లక్షల మంది మాత్రమే మున్నూరు కాపులు ఉన్నట్లుగా ఎలా చెప్తున్నారని ప్రశ్నించారు. ఈ పది సంవత్సరాల కాలంలో మున్నూరు కాపు జనాభా పెరగక పోగా 15 లక్షల మంది మున్నూరు కాపులు ఏమైపోయారో లెక్కలు చెప్పాలని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. కులగణన చేసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, కావాలనే తెలంగాణ రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గమైన మున్నూరు కాపుల జనాభాను తగ్గించి చూపించారని, అధికారుల నిర్లక్ష్యం వల్ల తెలంగాణ రాష్ట్రంలో 2014 వ సంవత్సరంలో బీసీ జనాభా 51 శాతం ఉండగా ప్రస్తుతం 46 శాతం మాత్రమే ఉన్నట్లుగా తగ్గించి చూపించారని అన్నారు. ఇదంతా చూస్తుంటే కావాలనే బీసీల పట్ల నిర్లక్ష్యంగా, బోగస్ సర్వే చేసినట్లు తెలుస్తుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇప్పుడు నిర్వహించిన కులగణన సర్వేను రద్దుచేసి, తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పారదర్శకంగా కులగణన సర్వేను చేయాలని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో చెప్పినట్లుగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు చింతా నాగరాజు, సాదం రామకృష్ణ, తోట మల్లేశ్వర రావు, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వర రావు, గంధం నరసింహారావు, బాలినేని సత్తిబాబు, సమ్మెట వెంకట అప్పారావు, మేడిశెట్టి సాంబశివరావు, అడపా శ్రీనివాసరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, బాదర్ల జోషి, రాంశెట్టి లక్ష్మణ్, గంధం సతీష్, పాటి భద్రం, జ్యోతుల రమేష్ , సుంకర రంగారావు, భోగి లక్ష్మయ్య, బాలినేని వీరయ్య, బాలినేని సత్యం, జమ్ముల శివ, సత్యాల పెద్దయ్య, ధర్మపురి ప్రసాద్, అన్నం ప్రభాకర్, దేశెట్టి కృష్ణ, బండారి సుధాకర్, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి, మద్దిరాల అశోక్, వేమా రాంబాబు, లక్ష్మీనారాయణ, బాలినేని లచ్చు, పుప్పాల సత్యం తదితరులు పాల్గొన్నారు

# తీర్థాల జాతరకు వాహనాల దారి మళ్లింపు

**ఖమ్మం క్రైం, నవభూమి,ఫిబ్రవరి 24:** మహా శివరాత్రి సందర్భంగా రూరల్ మండలం తీర్థలా సంగమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీస్ శాఖలో రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు పోలీస్ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు పోలీస్ కమిషనర్ సూచనలు

1. ఖమ్మం పట్టణం వైపు నుంచి వచ్చే వాహనాలు వయా దానవాయిగూడెం, రామన్నపేట, కామాంచికల్ మీదుగా వచ్చి కామాంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జ్ రోడ్డు కి ఇరువైపుల సూచించిన పార్కింగ్ లో ఆర్టీసీ బస్సులు మీనహ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పార్కింగ్ చేసుకోగలరు. ట్రాక్టర్లు, లారీలు కామంచికల్, పాటివారి గూడెం నుండి జాన్బాద్ తండా వెళ్లే దారిలో వెళ్లి కామంచికల్ బ్రిడ్జి దగ్గర పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి.
2. డోర్నకల్, పాపటిపల్లి మీదుగా వచ్చు వాహనాలు కామాంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద కుడి వైపు ఉన్న జామయిల్ తోట నందు గల పార్కింగ్ నందు వాహనాలు నిలుపగలరు.




3. మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుంచి వచ్చు వాహనాలకు తీర్థాల గ్రామ ప్రవేశం నందు వాహనాలు నిలుపుకోగలరు.
4. కురవి, ములకలపల్లి వైపు నుండి తీర్థాల జాతరలకు వచ్చు భక్తుల వాహనాలు అయిన ఆటో లు, ట్రాక్టర్లు వయా యంవి పాలెం, గుండాల తండా మీదుగా తీర్థాలకు చేరుకోగలరు.
5. ఖమ్మం రూరల్ నుండి వచ్చు ద్విచక్ర వాహనాలు మరియు కార్లు వయా పల్లెగూడెం, గోళ్ళపాడు మీదుగా ఆకేరు బ్రిడ్జ్ వరకు దారి మళ్లించినట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు దీన్ని గమనించి పోలీస్ వారికి సహకరించాలని సూచించారు.

# కార్మిక సమస్యలను పరిష్కరించాలి

- ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

**రుద్రంపూర్ ఫిబ్రవరి 24 నవభూమి:** కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి గని మేనేజర్ రాజేశ్వరరావు ను కోరారు. జె.వి.ఆర్ ఓసి లో ఈపి ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ దగ్గర్లో ఉన్న డంపర్లు నడపడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని చర్చించారు. నూతనంగా హెచ్.ఈ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐ.ఈ.డి నాన్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సూపర్వైజర్ స్టాఫ్ పలు సమస్యల పరిష్కరించాలని , మహిళ ఉద్యోగులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని , సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , క్రషర్స్ క్యాబిన్స్ మరమ్మతులు చేపించాలని , యాక్టింగ్ చేసే ఉద్యోగులకు యాక్టింగ్ మాస్టర్ వచ్చే విధంగా చూడాలని , ఉద్యోగులకు వాటర్ బాటిల్స్ ఇప్పించాలని తదితర సమస్యలపై దానిమీదలతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మేనేజర్ పై అధికారుల దృష్టి తీసుకెళ్లి త్వరగా పూర్తయ్యే విధంగా చూసుకుని,హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు జి.ఎం చర్చల



ప్రతినిధి గౌస్ బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ , తీగల క్రాంతి కుమార్ ( బ్రాంచ్ సెక్రటరీ , సీతారామరాజు బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామారావు ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , నాయకులు రాజశేఖర్ , సందీప్ , హరికుమార్ , చాంద్ , రఫీ , రామచందర్ , యాకూబ్ , మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్, బాలకృష్ణ , రాము , ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఒత్తిడిని జయిస్తే వజ్రంలా తయారవుతారు





**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 24 నవభూమి:** పరీక్షలంటే భయం వీడి ఒత్తిడిని దూరం చేస్తే విజయం మన వెంటే ఉంటుందని వత్తిడిని తగ్గించుకోవాలంటే సూచించిన నియమాలను పాటించాలని ఇంపాక్ట్ ట్రెయినర్స్ ప్రసాద్, నవాబ్ పాషా అన్నారు. సోమవారం స్థానిక సత్యసాయి కళ్యాణమండపంలో ఎంఈఓ ప్రసాదరావు అధ్యక్షతన అశ్వారావుపేట ప్రవేటు స్కూల్స్ అసోసియేషన్,రిటైర్డు ఏ ఈ కృష్ణార్జునరావు ఆధ్వర్యం లో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ప్రతీ విద్యార్థి వత్తిడికి గురవుతున్నారని సమయపాలన, సరైన ప్రణాళిక వేసుకుంటే వత్తిడికి దూరం కావచ్చునని పాజిటివ్ గా వత్తిడిని స్వీకరించవచ్చునని, నెగిటివ్ వత్తిడిని దూరం చేయాలని ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ప్రముఖ సైకాలజిస్ట్ ఇంపాక్ట్ శిక్షకురాలు సుప్రియ, వి. డి ఎస్ ప్రసాద్ అన్నారు. సమయపాలన పాటించాలని ప్రశ్నకు కేటాయించాల్సిన సమయాన్ని నిర్దేసించుకోవాలని ప్రాణాయామం చేయాలని,సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని,సాత్విక ఆహారాన్ని భుజించాలని ప్రముఖ ఇంపాక్ట్ ట్రైనర్ నవాబ్ పాషా, విజయలక్ష్మి అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్త ప్రభాకరాచార్యులు, చలపతి రావు,ప్రవీణ్ కృష్ణార్జు నరావు, సుశీల పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో పూజలు

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను ఆహ్వానించిన కమిటీ

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి24 నవభూమి ప్రతినిధి:** మహాశివరాత్రి సందర్భంగా పాల్వంచ బొల్లోరిగూడెం లోని శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 26, 27న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సోమవారం రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ను దేవాలయం కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ నెల 26 తేదీన ఉదయం రుద్రాభిషేకాలు, రాత్రి శివపార్వతుల కళ్యాణం, 27 తేదీన అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, సభ్యులు శనగా రామచందర్, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, ముడిక శ్రీనివాసరావు, అరుణ్ స్వామి, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ నాయకుడు గుమ్మడి నరసయ్య

- కాంగ్రెస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- సిపిఐ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, ఇల్లెందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి



**ఇల్లెందు రూరల్ ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో సోమవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి, నాయిని రాజు, ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకూబ్ కావాలి పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి, తన జీవితాన్నంత ధారపోసిన మచ్చలేని ఆదర్శ నాయకుడు గుమ్మడి నరసయ్య పై కాంగ్రెస్ చోట మోట నాయకులు అర్థంపర్థం లేని విమర్శనం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో గుమ్మడి నరసయ్య ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో అన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించారని అన్ని గ్రామాలలో స్కూల్స్ నిర్మాణం చేశారని, చెరువులు, కుంటలు పోయించారని గ్రామాలకు విద్యుదీకరణ చేయించారని వ్యవసాయ రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. వేలాది ఎకరాల పోడు భూములు గుమ్మడి నరసయ్య అండతోనే సాధించుకున్నారని అన్నారు. ఇల్లందులో పడడానికి బొగ్గు బావులు మూతపడడానికి కార్మికులు తగ్గిపోవడానికి పీవీ నరసింహారావు తీసుకొచ్చిన నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలె కారణమని వారన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం అఖిలపక్షాన్ని తీసుకొని ఢిల్లీ దాకా గుమ్మడి నరసయ్య అనే విషయాన్ని కాంగ్రెస్ చోటామోటా నాయకులు గుర్తించుకోవాలని, బస్టాండ్ అభివృద్ధికి కృషి చేసింది ఉమ్మడి నరసయ్య కారణం అన్నారు. ఇల్లందులో గవర్నమెంట్ హాస్పిటల్ , డిగ్రీ కళాశాల, సబ్ స్టేషన్, గుమ్మడి నరసయ్య హయాంలోనే వచ్చాయని అన్నారు. 1994, 99 మధ్యలో ఎన్టీఆర్ ని, చంద్రబాబు ని, గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్యే గానే ఉండి కలిశారని, 2009,14 మధ్య కాలంలో వైఎస్ఆర్ ని, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి ని మాజీ ఎమ్మెల్యే గానే ఉండి కలిశారని గుర్తు చేశారు. గత సంవత్సరం కాలంగా ఇల్లందు నియోజకవర్గానికి అందించాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలవడానికి అనేక దఫాలుగా ప్రయత్నం చేస్తున్న అపాయింట్మెంట్ ఇవ్వకుండా చేస్తున్నారని, కనీసం ఎప్పుడు కలుస్తారో కూడా చెప్పడం లేదని, ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు నీరు తప్ప వేరే ప్రత్యామ్నాయం లేనందున ఇంతగా ప్రయత్నం చేస్తున్నప్పటికిని ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని చెప్పుకునే, ఎమ్మెల్యే కోరం కనకయ్య కనీస ప్రయత్నం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి మూడు జిల్లాల్లో కలుపుతుంటే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పట్టించుకోలేదని గతంలో డిలిమిటేషన్ పేరుతో ఎక్కడో దూరంగా ఉన్న కామేపల్లి మండలాన్ని ఇల్లందులో కలిపి పక్కనే ఉన్న కారేపల్లి మండలాన్ని వైరాలో కలిపారని గుండాల మండలాన్ని పెనుపాకలో కలిపారని కుట్రలు కుతంత్రాలతో గుమ్మడి నరసయ్య ని ఓడించుటకు ప్రయత్నాలు చేశారని వారు గుర్తు చేశారు వాస్తవాలను గమనించకుండా కాంగ్రెస్ నాయకులు మచ్చలేని నాయకుడి పై ఆరోపణలు చేయడం గర్వనీయమన్నారు గిరిజన ప్రజలు ఎక్కడైనా అభివృద్ధి పరిశీలన చేస్తే అది ఇల్లందు నియోజకవర్గమే కనిపిస్తుందని ఇందుకు సాక్ష్యంగా అనేక గిరిజన సంఘాల రివ్యూ తెలియజేస్తుందని వారు గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో గిరిజనులు ఆర్థికంగా సాంస్కృతికంగా విద్యాపరంగా ఇతర కులాలతో పోటీ పడగలిగేంత ఎదిగారంటే అది గుమ్మడి నరసయ్య పోరాట ఫలితమైన అనే విషయాన్ని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో నుండి బయటకు వెళితే పక్కనే పాకాల కొత్తగూడం భద్రాచలం ప్రాంతాలను మనం పరిశీలించినప్పుడు గిరిజన ప్రజలు బాగా వెనుకబడి ఉన్నారని విషయం అర్థమవుతుందని ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల్లో గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఏ విధంగా ఉందో గమనించాలని వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఎదలపల్లి సావిత్రి, పార్టీ డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ, పట్టణ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మార్చిలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలు

- జర్నలిస్ట్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 24:** జర్నలిస్టుల సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ ఆరోపించారు. అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) స్టీరింగ్ కమిటీ సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మంలో జరిగింది. ఈ సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ ఒక పక్క జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే మరో పక్క సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాజీ ధోరణిని అవలంభించబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన అక్రిడేషన్ల విషయంలో ఒక నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. హెల్త్ కార్డుల సమస్య కూడా పెండింగ్లో ఉందని పలువురు జర్నలిస్టులు సరైన సమయంలో వైద్యం అందక ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా మహాసభలను మార్చి చివరి వారంలో వైరాలో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దీనితో పాటు మాటేటి వేణుగోపాల్ కన్వీనర్ గా క్రమశిక్షణ కమిటీని, మైసా పాపారావు కన్వీనర్గా, సభ్యత్వ స్కూట్నీ కమిటీని ఏనుగు వెంకటేటేశ్వరరావు కన్వీనర్ మహాసభల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలువురు జర్నలిస్టులను ఈ కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో పోరాట కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర బాధ్యులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, ఖమ్మం నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం దుకాణాలు బంద్

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 24:** ఈనెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో రెండు రోజులు పాటు మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు..25వ తేది సాయంత్రం 4 గంటల నుండి 27వ తేది సాయంత్రం 4:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, కల్లు కంపౌండ్లు మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా రెండు రోజుల పాటు మద్యం దుకాణలు మూసి వేసి సహకరించాలన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



# సిపిఐ పార్టీ సానుభూతి పరురాలి మృతి

## నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, స్థానిక నాయకులు



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 24:** ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల లెప్రసీ కాలనీకి చెందిన సిపిఐ సానుభూతిపరురాలు సైదమ్మ (70 ) అనారోగ్యంతో మంగళవారం ఇంటి వద్ద మృతి చెందింది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. మృతురాలికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు దండి రంగారావు, బియ్యాల రాజు లెప్రసీ కాలనీ నాయకులు యోబు., లక్ష్మణ్ ,కృపాకర్, జేమ్స్ ,కమల్ తదితరులు ఉన్నారు.

# సంస్కృత భాషాపై పెరుగుతున్న ఆసక్తి

**దిల్సుఖ్ నగర్ ఫిబ్రవరి 24 (నవభూమి):** తెలంగాణ సంస్కృత భారతీ అనే స్వచ్ఛంద ప్రచార సంస్థ ద్వారా సంస్కృత భాషను జన సామాన్యానికి చేరువ చేసే ఉద్యమంలో భాగంగా ఎన్నో విభాగాలలో శిక్షణా కార్యక్రమములు గత కొన్నేళ్లుగా చేపట్టింది. అందులో భాగంగా దూర విద్యా విభాగము ద్వారా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే నాలుగు స్థాయిలలో ఆయా కోర్సులకు సంబంధించిన పరీక్షలు నేడు తెలంగాణలో ఏడు కేంద్రాలలో జరుపబడ్డాయి. అందులో ఒకటిగా దిల్సుఖ్ నగర్ విభాగంలో ఈరోజు23/2/25 ఆదివారమున స్థానిక శ్రీ వేంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాల కేంద్రముగా ప్రవేశః, పరిచయ శిక్షా, కోవిద అనే పరీక్షలు నిర్వహించడం జరిగింది. సంస్కృత భాషాభిమానులైన పదిహేను సంవత్సరాల పైబడిన వారు యువతీ యువకులు, వృద్ధులు మొత్తం 53 మంది హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సుమారుగా వేయి మంది చొప్పున ప్రతి ఏటా ఈ పరీక్షలు రాస్తుంటారు. తెలంగాణ దూర విద్యా విభాగ ప్రముఖ్ శ్రీ గిరి హరినాథ్ ప్రత్యేక పర్యవేక్షణాధికారిగా విచ్చేశారు. దిల్సుఖ్ నగర్ పరీక్షా కేంద్ర సంయోజకులు గజ్జల యాదయ్య సరూర్ నగర్ ప్రాంత సంయోజకులు శ్రీ పొన్నగాని ఉపేందర్, శ్రీ మహిపాల్ రెడ్డి మహోదయ శ్రీ ఉమేష్ త్రివేది వీరంతా కలసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు

# పరిగి,సాధన మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (నవభూమి):** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి బంగారి రామస్వామి మాట్లాడుతూ ఈ యొక్క వైద్య శిబిరంలో వచ్చిన గ్రామ ప్రజలకి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి 85 మందికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు వస్తే హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా మన పరిగి లోనే అన్ని వసతులతో కూడిన సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అతి తక్కువ ఖర్చులతో వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన, ఆస్పత్రి ఎండి బంగారి రామస్వామి, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తీర్థాలలో జాతర ఏర్పాట్లు పూర్తి

- వాహనదారులు ఈ రూట్‌లలో మాత్రమే ప్రయాణించండి
- సీపీ సునీల్ దత్




**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 24:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తీర్థాల జాతరకు వచ్చే వాహనదారులు, భక్తులకు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో పలు సూచనలు చేశారు. ఖమ్మం నగరం వైపు నుంచి వచ్చే వాహనాలు దానవాయిగూడెం, రామన్నపేట, కామాంచికల్ మీదుగా వచ్చి కామాంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జి రోడ్డుకి ఇరువైపుల సూచించిన పార్కింగ్ లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పార్కింగ్ చేసుకోవలన్నారు. ట్రాక్టర్లు, లారీలు కామంచికల్, పాటివారిగూడెం నుండి జాన్ బాద్ తండా వెళ్లే దారిలో వెళ్లి కామంచికల్ బ్రిడ్జి దగ్గర పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. డోర్నకల్-పాపటపల్లి మీదుగా వచ్చే వాహనాలు కామాంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద కుడివైపు ఉన్న జామాయిల్ తోట వద్ద గల పార్కింగ్ నందు వాహనాలు నిలపాలని సూచించారు. మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుంచి వచ్చే వాహనాలు తీర్థాల గ్రామ ప్రవేశం నందు వాహనాలు నిలుపుకోవలన్నారు. కురవి-ములకలపల్లి వైపు నుండి వచ్చే వాహనాలు ఆటోలు, ట్రాక్టర్లు యంవి పాలెం, గుండాల తండా మీదుగా తీర్థాలకు చేరుకోవాలన్నారు. ఖమ్మం రూరల్ నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు, కార్లు పల్లెగూడెం, గోళ్ళపాడు మీదుగా ఆకేరు బ్రిడ్జి పక్కన పార్క్ చేయాలన్నారు. వాహనాలు చెప్పిన రూట్ లల్లో మాత్రమే ప్రయాణించాలని, వేరే రూట్ లల్లోకి వచ్చి ట్రాఫిక్ జామ్ కలిగించవద్దని వాహనదారులకు సూచించారు. పోలీస్ వారికి, భక్తులకి వాహనదారులు సహకరించాలని కోరారు. ప్రకటన తెలిపిన వారిలో ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజు, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ ఉన్నారు.

# రాత్రి సమయాలలో ఇసుక బకాసురుల బరితెగింపు

- రాత్రి సమయాల్లో అక్రమంగా ఇసుక రవాణా
- రాజకీయ నాయకుల అండదండలతో దందాలు చేస్తున్నారని అనుమానాలు
- పగలు రాత్రి అని తేడా లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఇండ్ల ముందు ఇసుక డంప్‌లు
- చోద్యం చూస్తున్న మండల అధికారులు





**పరిగి ఫిబ్రవరి24 (నవభూమి )** రాత్రి వేళలో ఇసుక బకాసురులు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారు.ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో అక్రమంగా ఇసుకను తరలించి తమ తమ ఇండ్ల ముందు డం ప్ చేసుకుంటున్నారు. ఓ పక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ ఇసుకపై ఉక్కు పాదం మోపాలని అక్రమ ఇసుక రావణా తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు చెప్తున్నా అవి ఏమాత్రం లెక్క చేయకుండా మండల అధికారులు చూసి చూడనట్లు




వ్యవహారిస్తున్నారని గ్రామస్తులు స్థానికులు ఆరోపిస్తున్నారు .కావున ఇకనైనా మండలాధికారులు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రాత్రికి రాత్రి ట్రాక్టర్ల కొద్దీ అక్రమ ఇసుక రవాణా :** దోమ మండల పరిధిలోని దిర్సం పల్లి గ్రామానికి ఆమడ దూరంలో ఉన్న వాగులో నుంచి రాత్రి వేళలో ఇసుకను మాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ ఆరోపించారు. దిర్సం పల్లి గ్రామం లో పక్కనే ఉన్న వాగు లో నుంచి రాత్రి సమయంలో తమ ఇష్టానుసారంగా వాగులోనుంచి ఇసుకను తరలిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ పేర్కొన్నారు . ఉన్నంత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# పట్టభద్రులారా ఆశీర్వదించండి

- మీ సమస్యలపై శాసనమండలిలో గళం వినిపిస్తా
- మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**మెదక్ నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి నిరుద్యోగ సమస్య రాష్ట్రంలో కొనసాగుతుందని ఇప్పటికైనా పట్టభద్రులారా కళ్ళు తెరిచినన్ను మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఆశీర్వదించండి అని కోరారు. సోమవారం పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి, బుచ్చి బాబు,సంతోష్ రెడ్డి, నర్సింహులు, సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి కి మద్దతుగా మాట్లాడుతూ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు రావలసి ఉండగా అనివార్య కారణాలవల్ల రాలేక పోయారని కావున చరవాణి ద్వారా మాట్లాడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండే పట్టభద్రులకు ఎలాంటి అవకాశాలు లేక నిరుద్యోగంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు అయి 14 నెలల్లో ఇప్పటివరకు ఎలాంటి సహకారం అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను 2002 నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటున్నానని ఆనాటి నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నిరుద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తూ అనేక సేవలు చేస్తున్నానని గుర్తు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా నేను ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగ సమస్యపై ముందుకు వెళుతున్నానని కావున శాసని మండలిలో తన గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలని వారు కోరారు.